నవతెలంగాణ
మెదక్
1
శనివారం | 21 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



నవ తెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంటులో భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ను అవమానించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వైఖరిని నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యసభలో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, నాగరాజ్, ప్రదీప్ యాదవ్, అమీర్ బేగ్, నవాజ్, కిరణ్ గౌడ్, యాదగిరి, మేకల అరుణ్, కొసిని రాజు, శ్రీశైలం యాదవ్, కరుణాకర్, పాల్గొన్నారు.

25న సీఎం పర్యటన

- ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన ఈ నెల 25 న ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన , మెదక్ చర్చి సందర్శన, పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 25 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి మెదక్ చర్చిని సందర్శించనున్నారని తెలిపారు. అనంతరం ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ప్రాంగణంలో ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు, హెలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా ఉద్యమాలకు
కార్మిక వర్గం అండగా నిలవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- కార్మికవర్గం, కర్షకులు విరాళాలు అందజేయడం అభినందనీయం
- రాబోయే రోజుల్లో సీపీఐ (ఎం) సమరశీల పోరాటాలు
- సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేద్దాం
- సాండ్విక్ కార్మికులు రూ.10 లక్షల విరాళం అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సమస్యలకు కార్మిక వర్గం అండగా నిలవాలని, కార్మికవర్గ సమస్యలపై సీపీఐ(ఎం) ముందు భాగాన నిలిచి పోరాడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని సాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ చుక్క రాములుకు యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని చుక్క రాములు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం కార్మిక వర్గం, కర్షకులు విరాళాలు ఇచ్చి



తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. ఇప్పటికే సీపీఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మహాసభల గురించి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండా మహాసభలకు ఆర్థికంగా సహకరించాలని ఆయన కోరారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సీపీఐ(ఎం) పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, యూనియన్ నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వీరా రావు, సదాశివరెడ్డి, కే నర్సింహులు, బివిఆర్ కే రాజు, కేవి ఎస్ ఎన్ రాజు, ఉదయ్, బాల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీమా స్వాహా కేసులో నిందితురాలు అరెస్ట్ జైలుకు తరలింపు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

భర్త బతికుండగానే మరణించాడని తప్పుడు మరణ ధృవపత్రం పెట్టి రైతు బీమా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలో నిందితురాలిని అరెస్టు చేసి సంగారెడ్డి జైలుకు తరలించినట్టు హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన లెంక మల్లేశం బ్రతికుండగానే మరణించినట్లు తప్పుడు మరణ ధృవపత్రాలు పెట్టి రైతు బీమా స్వాహా చేశారని బూరుగుపల్లి ఏఈఓ స్వాతి ఫిర్యాదు చేశారు. అనంతరం కేసు దర్యాప్తులో భాగంగా మల్లేశం భార్య పద్మను విచారించగా రైతు బీమా డబ్బులు స్వాహా చేసినట్లు ఒప్పుకోవడంతో అరెస్టు చేసి సంగారెడ్డి జైలుకు తరలించినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ఉందని తెలిపారు.

నందిగామ దుర్గా రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యం పట్టివేత

కొనసాగుతున్న విజిలెన్స్ అధికారుల దాడులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని దుర్గారైస్ మిల్లులో పిడిఎస్ రైసును విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. 360 క్వింటాళ్ల బియ్యం దొరికినట్లు విజిలెన్స్ అధికారులు ద్రోణాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి తహశీల్దార్ ప్రభాకర్, డిఎం, డిఎస్ఓ, మండల తహశీల్దార్ సురేష్ కుమార్, డిటిసిఎస్ రాజేశ్వరి, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ ప్రీతి, ఆర్ఐ 2 ఇమాద్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి నాయకుల అండ

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం



గత నెలలో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన నరసింహ కుటుంబానికి డబుల్ బెడ్ రూం, ముప్పై లక్షల రూపాయలు కేటాయించడంతో తమకు న్యాయం చేసిన అందరికీ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నరసింహ మృతి చెందిన రోజున వారి కుటుంబానికి అండగా నిలిచి, తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చేసిన మెదక్ ఎంపీ రఘునందనరావు, జిల్లా కలెక్టర్ క్రాంతి, బీజేపీ బొల్లారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారిలకు ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కృషి మరువలేనిదన్నారు. మెదక్ ఎంపీ రఘునందనరావుతో చర్చించి జాతీయ స్థాయి అధికారులతో మాట్లాడి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చేయడంలో ఆనంద్ కృష్ణారెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. అంతేకాకుండా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అందరు కౌన్సిలర్లు తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు డబుల్ బెడ్ రూం కేటాయించడంలో సహాయసహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నార్సింగి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నార్సింగి ఆటో యూనియన్ అధ్యక్షుడు మైలారం రవీందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. తమకు ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదని, ఫ్రీ బస్సులు తెచ్చి ఆటో డ్రైవర్ల జీవితాలను అంధకారంలోకి నెట్టారని వాపోయారు. ఫ్రీ బస్సుల వల్ల ఆటలకు గిరాకీలు తగ్గి తమ జీవితాలు భారం అయ్యాయని, పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక, ఇంటి అవసరాలు తీర్చలేక అవస్థలు పడుతున్నామని, తమ జీవితాలు అప్పుల మయం అవుతున్నాయని తమ గోడును వెళ్ళ బోసుకున్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కోసం వెళుతున్న తమను అరెస్టు చేశారని, ఇచ్చిన హామీని నెరవేర్చి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు రవీందర్‌తో పాటు సభ్యులు అవుసుల రమేష్, బొండ్ల రవి, ఆకుల శ్రీనివాస్, దండు కుమార్, దానియాలు, రత్నం, లింగం, నారాయణ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

పాఠశాలను సందర్శించిన ట్రైనింగ్ ఎస్ఐ

నవతెలంగాణ-న్యాల్‌కల్ : మండలంలోని మారుమూల గ్రామమైన ముర్తుజాపూర్ గ్రామానికి చెందిన పుష్పలత ట్రైట్రైనింగ్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి చదువు చెప్పిన గురువు ఆశీర్వాదాలు తీసుకున్నారు. వికారాబాద్ జిల్లాలో ట్రైని సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పుష్పలత తన విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ గురువులతో తనకు ఉన్న అనుబంధం గౌరవం మేరకు గురువైన సమియోద్దీన్‌ను కలిశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న గురువును మామిడిగి జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాల శిష్యురాలైన ఉన్నతమైన ఉద్యోగం సాధించి మొట్టమొదటిసారిగా తర్వాత పాఠశాలను సందర్శించడం, విద్యార్థులకు ప్రేరణ ప్రోత్సహం కలిగించేదింగా ఉందని మామిడిగి పాఠశాల ఉపాధ్యాయులు సమియోద్దిన్ తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఎస్ఐ పుష్పలతను శాలువాతో సన్మానించి అభినందించారు. . ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ పాటు సైబర్ క్రైమ్ అదేవిధంగా విద్యార్థి దశ నుంచి ఉద్యోగ దశ వరకు అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో మామిడిగి హెచ్‌ఎం చంద్రకళ ఉపాధ్యాయులు సమియేద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

నత్త నడకన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే అర్హులను గుర్తించేందుకు చేపట్టింది. మండలంలో సర్వే కొనసాగుతున్నా మండల అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ కరువైంది. గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే నత్త నడకన జరుగుతుంది. ఇప్పటివరకు ప్రజా పాలనలో 17340 ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు పేర్కొన్నారు. ఇంటింటి సర్వే 25 శాతం పూర్తయినట్లు చెప్పారు ..

నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి

నవతెలంగాణ-మనూర్ : మనూర్ మండలంలోని తుమ్మూర్ గ్రామానికి చెందిన రాంరెడ్డి నూతన గృహ ప్రవేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.. ఆయనతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, దత్తురెడ్డి తదితరులు పాల్గొన్నారు.........

అమిత్‌షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు ఖండన
- సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభ కొరకు ఇంటింటికి సీపీఐ(ఎం) విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ మాట్లాడుతూ, దళితుల వెనుక బాటుతనాన్ని అంటరాని తనాన్ని తీవ్రంగా ప్రశ్నించి, తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌ను పలుచన చేస్తూ వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రధానమంత్రి మోడీ సమర్థించడాన్ని ఖండించారు. దేశ ప్రజలను ఎలా పాలించాలోనన్న సమానత్వ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చింది అంబేద్కర్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దళితులకు రిజర్వేషన్ కేటాయింపులో అంబేద్కర్ కృషి ప్రత్యేకమైనదని తెలిపారు. ఇంత చరిత్ర ఉన్న ఓ మహనీయున్ని చులకన చేస్తూ మాట్లాడటాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. రాజ్యాంగ మార్పు అనేది బీజేపీ లక్ష్యమని, దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలనే యోచనలో భాగంగానే అమిత్‌షా అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవే తప్ప మరొకటి కాదన్నారు. హోంమంత్రి వ్యాఖ్యలను మేధావులు ప్రజలు ఖండించాలన్నారు. జనవరి 25 నుంచి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అశోక్, సురేష్, మహిపాల్, ఆంజనేయులు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



అంతా గణితమయం



- ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ వై.ఎన్.రెడ్డి
- గీతంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం
- శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోగలిగే ఏకైక భాష గణితం అని, గణితం లేని ప్రదేశం లేదా జీవితం లేదని, అంతా గణితమయమని ఎన్ఐటీ వరంగల్ గణిత శాస్త్ర ఆచార్యుడు ప్రొఫెసర్ వై.ఎన్.రెడ్డి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వాస్తవానికి ఈ నెల 22న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి, కానీ వరుస సెలవుల వల్ల రెండు రోజుల ముందే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వై.ఎన్.రెడ్డి 'గణితం: నేర్చుకునే భాష' అనే అంశంపై ఉపన్యసించారు. విశ్వజనులందరిలోకి భారతీయులకి గణిత శాస్త్రంపై పట్టు అపారమని, దీనిని యువత గుర్తెరిగి, ఆ రంగంలో రాణించేందుకు యత్నించాలని పిలుపునిచ్చారు. గణితంపై పట్టు సాధిస్తే, ఎంతటి చిక్కు సమస్యనైనా సులువుగా పరిష్కరించవచ్చని, అందుకే భారతీయులు అత్యున్నత స్థానాలలో రాణిస్తున్నట్టు చెప్పారు. కేంద్రం ప్రభుత్వం 'శకుంతల' పథకం కింద గణితంలో బంగారు పతకం సాధించిన విద్యార్థినులకు నేరుగా పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించడమే గాక, గౌరవ ఉపకార వేతనాన్ని కూడా అందజేసి, ప్రోత్సహిస్తున్నట్టు డాక్టర్ రెడ్డి తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ గణితాచార్యుడు డాక్టర్ రాజేష్ కన్నా, 'ఎలా లెక్కించాలి?' అనే అంశంపై మనోహరమైన ఉపన్యాసంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ప్రతి దానికీ పునాది గణితంపై ఆధారపడి ఉందని, అందువల్ల గణిత నేపథ్యం ఉన్న వారికి అపార ఉపాధి అవకాశాలున్నట్టు ఆయన చెప్పారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ వర్చువల్‌గా కీలకోపన్యాసం చేస్తూ, యువతను గణితం వైపు ప్రేరేపించడంతో పాటు ఆయా సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను వారిలో పెంపొందించాలని సూచించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా అతిథులను స్వాగతిస్తూ, దైనందిన జీవితంలో గణిత శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ సహాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.మారుతీప్రసాద్ వందన సమర్పణ చేశారు. అధ్యాపకులు, విద్యార్థి సమన్వయకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృష్ణ కుమ్మరి, నందిత, షాజియా ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక భూమిక పోషించారు. ఈ వేడుకలో క్విజ్, మ్యాథమెటికల్ మోడల్-పీపీటీ ప్రజెంటేషన్ వంటి పలు ఆకర్షణీయమైన పోటీలను నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారాలు, బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. రుద్రారంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, మల్కాపూర్‌లోని అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.

వివిధ రంగాలలో అభివృద్ధి చెందడానికి శిక్షణ

నవతెలంగాణ-కొండాపూర్



మారుమూల ప్రాంతాల్లో నివసించే షెడ్యూల్డ్ కులాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, ఉన్నత విద్యను అభ్యసించడానికి వివిధ రంగాలలో ఉపాధి పొందేందుకు కృషి చేస్తున్నామని వాయిస్ ఫర్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అనుప చింద్వత తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వాయిస్ ఫర్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ తెలంగాణలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కే జి బి వి లో బాలికల కోసం విద్యా శిబిరాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని కొండాపూర్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులను చైతన్య పరిచేందుకు పది రోజుల పాటు శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శిబిరంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం ఈ శిబిరానికి 83 మంది బాలికలు హాజరవుతున్నారని తెలిపారు. పాఠశాలలు అకడమిక్ నాన్-అకడమిక్ విద్య రెండింటికీ ప్రాధాన్యతనిస్తూ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో విద్య, భవిష్యత్తు ప్రణాళిక, లింగం లైంగికత, ముందస్తు వివాహం గర్భం, పోషకాహారం, మానసిక ఆరోగ్యం లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలు మహిళలు తమ కమ్యూనిటీలలో నాయకులుగా ఉండాలనే ఆలోచనను కూడా పరిచయం చేస్తామన్నారు. యుక్తవయస్సులోని బాలికలకు సాధికారత కల్పించేందుకు వాయిస్ ఫర్ గర్ల్స్ తరపున లిఖితా రెడ్డి , హితైశ్రీ కాటికాల,షెర్రీ జార్జ్,కీర్తన మెరుగు పని చేస్తున్నారని తెలిపారు. శిక్షణ అనంతరం ధృవీకరణ పత్రాలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- మెదక్ జిల్లాకు చేరిన ఆశా బస్ జాతా
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్

నవతెలంగాణ-మెదక్

ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అన్నారు. మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్ నుంచి పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త బస్సుజాత శుక్రవారం మెదక్ జిల్లాకు చేరుకున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశలకు కనీస వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, సంవత్సర కాలం గడుస్తున్నా ఆశాల సమస్యలను నేటికీ పరిష్కారించడం లేదన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్యశాఖ మంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేకసార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఆశాల సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. రాత్రనక పగలనక నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం ఆశలకు చెల్లిస్తున్నది మాత్రం పారితోషికమేనన్నారు. డెలివరీ సందర్భంగా అయితే రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశలు పడిగాపులు కాస్తున్న ఆశలకు కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. ప్రతి దాంట్లో 45 కేసులు ఉండాలని టార్గెట్ పెట్టి ఆశాలను ప్రభుత్వం వేదిస్తుందన్నారు. ఉషశ్రీయ పద్ధతిలో టీబీ స్ఫుటం డబ్బాలను ఆశలతో మోపిస్తూ వ్యక్తి చాకిరి చేస్తుందన్నారు. ఇంత చాకిరి చేస్తున్నా నేటికీ వారికి కనీస వేతనాలు కాకుండా పారితోషికాలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. వాళ్లకి కనీస వేతనంగా రూ.18 వేలు నిర్ణయించి శీతాకాల బడ్జెట్ సమావేశాల్లో అమలు చేయాలన్నారు. కనీస వేతనం ఈఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ హెచ్ ఎం స్కీమును ప్రైవేటీకరణ చేయకూడదన్నారు. బాధ్యతారహితంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు రెబల్ కోడ్‌లను తెచ్చిందన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశలకు రూ.18 వేలు కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి నీలాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ రాష్ట్ర కోశాధికారి గంగమణి, మెదక్ జిల్లా కార్యదర్శి బసవరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు నర్సమ్మ మషా యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



కాంటాక్ట్ ఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో సంగా రెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద కాంటాక్ట్ ఏఎన్ఎంలు 48 గంటల పాటు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ గతంలో దశలవారీగా అనేక ఆందోళన పోరాటాలు నిరవధిక సమ్మెలు చేసిన సందర్భంగా ప్రభుత్వము పోరాటాలకు తలొగ్గి త్రిసభ్య కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ కనీసం చర్చలు కూడా జరపకుండా మళ్లీ కొత్తగా ఏఎన్ఎం ల నియామక నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదన్నారు. వెంటనే వ్రాత పరీక్షను నిలిపివేసి యూనియన్‌లతో చర్చలు జరిపి ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్‌లో సర్వీస్ వెయిటేజీకి 50 మార్కులు ఇవ్వాలని వయో పరిమితిని ఎత్తివేసి సమాన పనికి సమాన వేతనాన్ని అందజేయాలన్నారు. ఎక్స్ గ్రేషియా ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించి జనాభా ప్రాతిపాదికన సబ్ సెంటర్లను పెంచి, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఏఎన్ఎంలు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకురాలు సంపూర్ణ, దీపిక, శ్యామల, జయ కళ్యాణి, శ్యామల, మాధవి పాల్గొన్నారు.

అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో న్యూ బస్టాండ్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.మహేష్ మాట్లాడుతూ నిండు రాజ్యాసభలో కేంద్ర మంత్రి అమిత్ షా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని దేశ ప్రజలను అవమానించడమేనన్నారు. వెంటనే అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని దేశ ప్రజలు ఆయన వ్యాఖ్యలను ఖండించాలన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దత్తు, పవన్, బాబా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-మునిపల్లి

పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణ సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మండలంలోని కంకోలు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రూం టూ రెడ్ సంస్థ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు ఈ అద్భుతమైన అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు,. అనంతరం కంకోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులకు తగు సూచనలు చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక అధికారులకు ఆమె సూచించారు. ఆమె వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి రామాచారి, తహసిల్దార్ ఆశాజ్యోతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరినందన్ రావు,మండల విద్యాధికారి భీంసింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుకారం, స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ నాయకులు నాగేష్,గ్రామ అధ్యక్షులు రమేష్, యువత అధ్యక్షులు రాజు, శివన్న తదితరులు పాల్గొన్నారు .

అభివృద్ధే తమ లక్ష్యం




- మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం అభివృద్ధే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ వైయస్సార్ కాలనీలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా నెలకున్న పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు, స్థానికులు డ్రైనేజి , నీరు, రోడ్ల సమస్యలను నాయకులకు తెలియజేసారు. కౌన్సిలర్ సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానికులు వివరించిన సమస్యలను విడతల వారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. .కాలనీ అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, రఘునాథ్ రెడ్డి ,మంకు రాజు, ముక్తర్, ఆది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని ఖమ్మం పల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి కలాల్ వెంకటేష్ కుమార్తె వివాహానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శుక్రవారం కంకోల్ గ్రామంలో లక్ష్మి కన్వెన్షన్‌లో ఖమ్మం పల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి కలాల్ వెంకటేష్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విచ్చేసి నవ దంపతులైన అశ్విని నవీన్‌లను ఆశీర్వదించారు. అనంతరం పార్టీ స్త్రీలతో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి వివాహ ఇందులో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు పైసల సాయికుమార్, మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైకిర మీనాక్షి, వాటి సీనియర్ నాయకులు గౌడిగామా శివశంకర్, పరశురాం, పార్టీ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


నవతెలంగాణ- జోగిపేట



జోగిపేట పట్టణానికి చెందిన గుమస్తా సంఘం సభ్యులు మందుల గోపాల్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గుమాస్తా సంఘం అధ్యక్షులు డాకూరి శంకరయ్య ఆదేశానుసారం సంఘం గౌరవ అధ్యక్షులు అయ్యోరి మల్లేశం మృతుడి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గుమస్తా సంఘంలో అనేక సంవత్సరాలు సేవలు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మధ్యాహ్నం జోగిపేటలో అంత్యక్రియలు నిర్వహించారు. సంఘం ఉపాధ్యక్షులు దుర్గయ్య తదితరులు ఉన్నారు.

వలస కూలీలకు వైద్య సేవలు

నవతెలంగాణ-కోహీర్




మండల పరిధిలోని గుడిగారి పల్లి గ్రామంలో సంగారెడ్డి వైద్యాధికారులు వలస కూలీలకు వైద్య సేవలు అందించారు. ఈ నేపథ్యంతో బిలాల్పూర్ హాస్పిటల్ నుంచి డాక్టర్ నరేందర్ ఆధర్యంలో వలస కూలీలకు శుక్రవారం వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మేనేజర్ టి విజయభారతి ప్లాంటేషన్ మేనేజర్ నీలకంఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

- ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కె.ప్రసాద్ రెడ్డి


నవతెలంగాణ-కోహీర్



మండలంలోని పిచేర్యాగడి తాండలో దేవసోత్ గోపాల్- తండ్రి, మాన్సింగ (53) గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకొన్నారు. విషయం తెలుసుకున్న ప్రజా నాయకుడు కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి,చింతిస్తూ..మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ అంతక్రియల ఖర్చు నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి, మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండ వాసులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ తృతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ- జోగిపేట




మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. పురోహితుడు ఆనంద్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం మహాగణపతి పూజ, దేవతా ప్రార్థన, మహా మంగళహారతి, అమ్మవారి మూల విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి, అమ్మవారికి విషేశ పుష్పలంకరణ చేసి పూజలు నిర్వహించి నైవేధ్యాన్ని సమర్పించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. నవీన్‌రెడ్డి, రాధిక దంపతులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మహిళ భక్తులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాధాలు స్వీకరించారు. అనంతరం అన్నధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేరి విమల శ్రీ సంగారెడ్డి, మాణిక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రమేశ్ గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వని రమేశ్, కిసాన్‌మోర్చ అధ్యక్షుడు కాల్వమీది జైరాంలు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై ఏసీబీ కేసు రాజకీయ కుట్ర

- బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట




ఈ ఫార్ములా రేస్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదు చేశారని జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ డిబి. నాగభూషణం, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు సార శ్రీధర్‌లు అన్నారు. శుక్రవారం వారు స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ వివిధ రూపాలుగా ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నందుకు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తున్నారన్నారు. అవినీతితో కూడిన ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేస్తున్నారని తెలిపారు. దీనిని సహించలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై కక్ష గట్టి కేసు నమోదు చేసిందన్నారు. కేటీఆర్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష సాధింపులు, డైవర్షన్ మాటలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మొగులయ్య, ఖాజా పాషా, సంతోష్, షకీల్, బిర్ల శంకర్, నాయికోటి అశోక్, ఎండీ గోరే, దాసరి దుర్గేష్, బాబా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్ములా ఈ-రేస్ పై ప్రభుత్వానికి అవగహన లేదు

- బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫార్ములా ఈ-రేస్‌పై ప్రభుత్వానికి అవగహన లేదని బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్‌ను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసులు నమోదు చేసి నిందితునిగా చూపాలని కుట్ర చేస్తుందన్నారు. ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీ లో చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తే ఎందుకు పెట్టడం లేదన్నారు. ప్రభుత్వానికి ఈ సమావేశంలో మాజీ సిడీసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్, కార్యదర్శి నర్సింలు, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, మల్ల గౌడ్, ఎర్రోళ్ల చిన్న, పరశురాం నాయక్‌లు పాల్గొన్నారు.


నేడు భేల్ బ్రహ్మకుమారీస్‌లో ధ్యాన దినోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-రామచంద్రాపురం

అంతర్ రాష్ట్రీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా బిహెచ్ఈఎల్ బ్రహ్మ కుమారీస్ కేంద్రంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారిస్ నేషనల్ కోఆర్డినేటర్ సరళ బెహన్ తెలిపారు. భేల్ కేంద్రంలో ధ్యాన దినోత్సవం సందర్భంగా ధ్యానానికి సంబంధించిన పలు విషయాలు, రాజ యోగ అభ్యాసం గురించిన పూర్తి సమాచారం, రాజయోగ అభ్యాసం వలన కలిగే లాభాలు అనే అంశాలపై బ్రహ్మ కుమారీ ప్రముఖులు తెలియ పరుస్తారన్నారు.

అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

- స్థానికులు పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- మాముళ్ల మత్తులో మున్సిపల్ యంత్రాంగం



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 278 గాంధీ నగర్‌లో నూటా ఇరవై గజాల స్థలంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంటి నిర్మాణం చేపట్టారు. సదరు వ్యక్తి మరో ముప్పై గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని మెయిన్ రోడ్ ఆనుకుని ఇంటి నిర్మాణం చేపట్టారు. నిత్యం అధికారులు ఇదే రహదారి గుండా రాక పోకలు సాగిస్తున్నా వారికి ఈ అక్రమ నిర్మాణాలు కనపడుట లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు సర్వత్రా కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

బసవరాజు, స్థానికుడు.

బొల్లారంలో అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని సైతం కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని బసవరాజు డిమాండ్ చేశారు.

నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి


నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ నియోజక వర్గానికి నవోదయ కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని శుక్రవారం ఢిల్లీ లోని పార్లమెంట్ లో విద్య శాఖ మంత్రి జయంత్ చౌదరి ని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణకు 9 నవోదయ రెసిడెన్సీ హాస్టల్ మంజూరు చేసినందున ధన్యవధము తెలియజేశారు.. సంగారెడ్డి జిల్లా లో జహీరాబాద్ పార్లమెంట్ లోని నారాయణఖేడ్ నియోజకవర్గం మూడు రాష్ట్రాలు తెలంగాణ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కలిసి ఉండడంతో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వెంటనే నారాయణఖేడ్ నియోజకవర్గంలో నవోదయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. నవోదయ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కూడా కేటాయిస్తామని అన్నారు.

మున్సిపాలిటీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- మున్సిపాలిటీలు వద్దు గ్రామపంచాయతీలే ముద్దు
- రైతు సంఘం వద్ద రైతుల నిరసన




నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు పోచుగారి మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సభ్యులు మద్దుల బాల్ రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో మున్సిపాలిటీలు వద్దు గ్రామ పంచాయతీలే ముద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షాన మండల ప్రజలందరితో కలిసి నిరసనలు నిరవధిక సమ్మెలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపాలిటీలను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామని మున్సిపాలిటీలు చేయడం వల్ల మండలంలోని గ్రామాల ప్రజల నుంచి విపరీతంగా టాక్సు వసూలు చేయడం తప్ప ప్రత్యేకంగా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. మున్సిపాలిటీ చేయొద్దని గతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి మెమరండం ఇచ్చినప్పటికీ తాను గుమ్మడిదల మండల ప్రాంతమంతా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కచ్చితంగా మున్సిపాలిటీ కానివ్వకుండా శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ శుక్రవారం వచ్చిన టీవీ మాధ్యమాలలో పత్రికల్లో చూసి మండల ప్రజలంతా ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో మంద బలరాం రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మ రెడ్డి, మహేష్ కుమార్, అంభ రాములు, పెంట గౌడ్, నిరుడి రమేష్, రవీందర్ రెడ్డి, పెంటరెడ్డి, కిష్టరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే పోటీ

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టాభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో నిలుస్తున్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి ఏ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నియామకాలు బాగున్నాయన్నారు. అయినప్పటికీ కొన్ని అక్కడక్కడ ఒడిదుడుకులు జరుగుతున్నాయని, వాటిని కూడా సవరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన విద్యా విధానంలో కూడా చాలా మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఒకేసారి 12 సంవత్సరాల తర్వాత బోర్డు పరీక్ష అంటే అది మంచి పరిణామం కాదన్నారు. నిరుద్యోగుల సమస్యలను తాను శాసన మండలిలో లేవనెత్తుతానన్నారు. ఇప్పటికే పట్టభద్రుల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రైవేట్ ఉపాధ్యాయులు పట్టభద్రులు వివిధ సంఘాల్లో పని చేస్తున్న పట్టభద్రులతో నేరుగా చర్చించి, వారి సమస్యలన్నిటిని తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని బార్ కౌన్సిల్‌తో పాటు కళాశాలలు, ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాలలో నిర్వాహకులు అధ్యాపకుల మద్దతు కోరినట్లు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర హై స్కూల్‌లో పట్టభద్రులతో కలిసి రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా మద్దతు తెలిపాలని కోరినట్లు కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ట్రస్మా దశరత్ రెడ్డి, కృష్ణ రెడ్డిలను సన్మానించారు.

పేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ కుట్ర

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి


నవతెలంగాణ-గుమ్మడిదల



పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సబబు కాదన్నారు నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా.. ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టారన్నారు. రాష్ట్రంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంద గ్రామాలను గ్రామ పంచాయతీలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆర్థిక శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పెనుమాల మురళీకృష్ణ విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీ పొందారు. ప్రొఫెసర్ ఎస్ పుల్లారావు హెచ్‌ఓడి ఆర్థిక శాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ లోని రైతు బజార్లు వాటి ప్రాముఖ్యత ప్రభావం అనే అంశంపై ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రైతు బజార్లపై పరిశోధన చేశారు. ఇందు కుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పొందారు. ఈ సందర్భంగా సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి అదేవిధంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్దులు టీచింగ్, నాన్ టీచింగ్ అధ్యాపక సిబ్బంది మురళీకృష్ణకు అభినందనలు తెలిపారు.

నూతన మెనూ ఎలా ఉంది

- మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా....
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- రంజోల్ బాలికల గురుకుల పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్



నవతెలంగాణ-జహీరాబాద్

రంజోల్ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నూతన మెనూ ఎలా ఉంది. మెనూ ప్రకారం గురుకుల పాఠశాలలో వంటలు వండుతున్నారా నాణ్యతతో కూడిన భోజనం పెడుతున్నారా అంటూ విద్యార్థులను ప్రశ్నించి, విద్యార్థుల సమస్యలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలుసుకున్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలం ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన మెనూ అమలుపై ప్రశ్నలను విద్యార్థులను అడిగి సమాధానం రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటగది స్టోర్ రూమ్ , కూరగాయలు బియ్యం చింతపండు తదితర సామాగ్రి ఎలా ఉందని కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ప్రిన్సిపల్ ఆదేశించారు. ఈ తనిఖీలో జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి. రామ్ రెడ్డి.మండల ప్రతేక్య అధికారి. బిక్షపతి.ఎంపీడీఓ.తహశీల్దార్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎప్ ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్




ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణ, జహీరాబాద్ మండలం, న్యాల్కల్, కోహీర్ మండలాల వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్ధం. ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి.వి.రాములు, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, బి.మల్లీకార్జున్, సోమప్ప,రాములు మరియు తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ 746,500ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.
- జహీరాబాద్ మండలం రంజోల్‌లో ఇంటింటి సర్వే పరిశీలించిన కలెక్టర్.

నవతెలంగాణ-జహీరాబాద్




సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పనులను కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతు న్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి, ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి. రామ్ రెడ్డి. మండల ప్రతేక్య అధికారి.బిక్షపతి.ఎంపీడీఓ. వెంకట్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ శనివారం స్కూల్స్ నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

- గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి



రెండవ శనివారం హాలిడే ఇవ్వకుండా స్కూల్స్ నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి డిఇఓ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా రెండవ శనివారం కూడా జిల్లాలో పాఠశాలను నడుపుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు చెప్పినగాని ప్రతి రెండవ శనివారం యధావిధిగా పాఠశాల నడపడానికి డివైఎఫ్ఐ యువజన సంఘం తరపున తీవ్రంగా ఖండించారు. దీంతో విద్యార్థులు మానసిక ఆందోళన గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా స్కూలు నడపడం చట్టవిరుద్ధమన్నారు. ఆయా ప్రవేట్ స్కూల్‌ల పైన నిఘా ఏర్పాటు చేసి పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, దౌజా నాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సంగం(కే) పంచాయతీ ఏర్పాటుకు గ్రామ సభ

నవతెలంగాణ-ఝరాసంగం




మండలంలోని తుమ్మన్ పల్లి పంచాయతీలోని అమ్లేట్ గ్రామంగా ఉన్న సంగం (కే) గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని శుక్రవారం జిల్లా డిఎల్ పిఓ అమృత, ఎంపిడిఓ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామస్తుల అభిప్రాయాలను వారు సేకరించారు. గ్రామానికి చెందిన ఎక్కువ మంది ప్రజలు తమ గ్రామాన్ని పంచాయతీగా చేయాలని గ్రామ సభల్లో తీర్మానించారు. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్ ఆధ్వర్యంలో సంగం (కే) ను పంచాయతీగా చేయాలని ఎంపిడిఓ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు.

క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్


- మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజానికానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని ఏసు క్రీస్తు పుట్టినరోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు మక్సుద్, రామలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ముర్జల్ , ఎఎంసి డైరెక్టర్ వంశీ ,మొయిజ్, రాజ్ కుమార్, పాస్టర్లు రవి, రమేష్, బాబు, జైపాల్,పాల్ రాజ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లక్డారంలో ఉచిత వైద్య శిబిరం




నవతెలంగాణ-పటాన్ చెరు


హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ అరే సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లక్డారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పటాన్‌చెరు పట్టణంలోని అమేధా హాస్పిటల్స్ డాక్టర్స్ రవి, రాజేంద్రలు వృద్ధులను, అస్వస్థతలో ఉన్నటువంటి మహిళలను, స్కూల్ విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పరీక్ష నిర్వహించి మందులను అందజేశారు. అదేవిధంగా సాత్విక్ రూరల్ అండ్ యూత్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెగ్నెన్సీ మహిళలు, రక్తహీనత ఉన్నటువంటి విద్యార్థులు, వృద్ధులకు పోషక ఆహారాన్ని ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కుమార్ రెడ్డి, జనం కోసం మనం ఫౌండేషన్ నిర్వాహకులు హరికృష్ణ, శశికళ పాల్గొని నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ భీమ్ సింగ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి కృష్ణయ్య పర్యవేక్షించారు. సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయకృష్ణకు, హరికృష్ణ, ఎన్ విశ్వనాథ్, ఉదయ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అమిత్‌షా మనువాద వ్యాఖ్యలను ఖండించాలి

నవతెలంగాణ-హత్నూర



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ తెలిపారు. అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ఎస్ఎస్ బీజేపీకి ఉన్న అవగాహనను వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారన్నారు దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలన్నారు. ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలపడం హర్షణీయమన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగంపై, ప్రభుత్వరంగ సంస్థలపై దాడి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామకమిటి అధ్యక్షులు సాయమొల్ల రాజు. మహేష్, గౌతమ్, లింగరాజు, లోకేష్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కొండాపూర్

రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా అమిత్‌షా మారారని కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ అన్నారు. అంబేద్కర్‌పై పార్లమెంట్లో అమిత్‌షా మాట్లాడడం బాధాకరమన్నారు. అమిత్ షా తన అగ్రకుల ఆధిపత్యాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రదర్శిస్తూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దళిత, బహుజన సమాజాన్ని అవమానించినట్టుగా వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్‌ను అవమానించడం సరికాదన్నారు. మనువాద భావజాలాన్ని పెంచి పోషించేలా అంబేద్కర్‌ను టార్గెట్ చేసి మాట్లడడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టుగా భావిస్తున్నామని తెలిపారు

షాద్ నగర్ ఎమ్మెల్యేను వెంటనే సస్పెండ్ చేయాలి



- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్

నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్ర శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహించే పెద్దల సభ, రాష్ట్రానికి శాసనాలను, చట్టాలను తయారుచేసే చట్టసభలో శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమాన పరిచేలా అనుచిత, అసభ్యంగా ప్రవర్తించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను వెంటనే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజలు అధికారం కట్టబెడితే హుందాగా, ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నిండు శాసనసభలో కండ కావరంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించడం దారుణమని ఆయన మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హయాంలో శాసనసభలో అతి కొద్దిమంది ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలుగా ఉన్నాగాని సభ మర్యాదలతో శాసనసభను పది సంవత్సరాల పాటు నడిపిన విషయాన్నీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గుర్తుంచుకోవాలన్నారు. నిండు అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష ఎమ్మెల్యేకు చెప్పును చూపించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసి, అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రాక్టర్ కేజీ వీల్స్ నుంచి కింద పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి : ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో వరి పొలాన్ని చదివి చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్ అకస్మాత్తుగా కిందపడి కేజీ వీల్స్ బలమైన గాయం కావడంతో కొనఊపిరిలో హాస్పిటల్‌కి తరలిస్తున్న క్రమంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి అరె గడెం గ్రామానికి చెందిన మెరుగు ప్రభాకర్ (40) అదే గ్రామానికి చెందిన కుక్కల శంకర్ ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి బురదలో పడిపోవడం వలన ట్రాక్టర్ వెనుక వైపు ఉన్న గొర్రు కేజీవీల్ తలకు తగలడం రక్తస్రావం ఎక్కువై స్పృహ కూలిపోయి అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ప్రభాకర్‌ను హుటా హుటిన ఆసుపత్రి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో చనిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై రాజు తెలిపారు. ప్రభాకర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



ఫార్ములా ఈ రేస్‌పై కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే శాసనసభ సమావేశాలలో చర్చ పెట్టాలని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ రేస్‌ను కేటీఆర్ తీసుకొచ్చారని కుట్రపూరితంగా దాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదానీతో ఉన్న ఫ్రెండ్షిప్ ని దారి మళ్ళించడం కోసం జరిగిన కుట్ర అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్‌లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, కౌన్సిలర్‌లు కొట్టాల విశ్వం, వంజరి జయరాజు, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకులు మోచి కిషన్, లక్ష్మీనారాయణ, సుఫీ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన మెదక్ మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్



ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు కామాటి కిషన్ నూతన నివాస గృహప్రవేశానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆమె వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, కౌన్సిలర్ కృష్ణ గౌడ్, గాయత్రి మాజీ కౌన్సిలర్ తదితరులు ఉన్నారు.

22వ తేదీన గవర్నర్ పర్యటన

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో .ఏర్పాట్లను పరిశీలించిన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఈ నెల 22వ తేదీన పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా మెదక్ చర్చి, కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాలలో డైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను జిల్లి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్ ను ప్రకారం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్ రాక మొదలుకుని , కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్ల గురించి చర్చించామన్నారు. నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తహశీల్దార్ గఫర్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అమీత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-పాపన్నపేట



పార్లమెంట్‌లో అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ యువజన నాయకులు మండల కేంద్రంలో శుక్రవారం మెదక్-బోడ్మట్ పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతమైతే రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేటకు మహేందర్, ఉపేందర్, మహేష్, కృష్ణ, ప్రశాంత్, హరీష్, సందీప్, మిన్పూర్ దావీదు, నాగసాన్ పల్లికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పుస్తెమట్టెల అందజేత

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి మానేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బ్యాగరి యాదమ్మ చంద్రయ్య దంపతుల కూతురు రాణి వివాహానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మంచి మనసుతో శుక్రవారం పుస్తె మట్టలను బహుకరించారు. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అండగా ఉంటూ వయోవృద్ధులకు నిత్య అన్నదానం చేయడంలో అందే వేసిన చేయని పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ని ఆస్తులున్న సహాయం చేసే చేతులు మిన్న అన్న మాటలను ఆచరణలో పెట్టి ఆపద్బాంధవునిగా మానేపల్లి గ్రామంలోనే కాక మండలంలో నిరుపేద ప్రజానీకానికి అండగా నేనున్నానంటూ ముందు వరుసలో నిలిచిన ఏకైక వ్యక్తి హనుమన్న గారి నరేంద్రుడే నారాయణుడు అయ్యాడు. అని ప్రజలంతా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ సిద్ది రెడ్డి మరి కొంతమంది నాయకులు ఉన్నారు.

సీనియర్ నాయకులు పెద్దపులి కిష్టయ్య మృతి

- ఘన నివాళులు అర్పించిన నాయకులు, అభిమానులు

నవతెలంగాణ-శివ్వంపేట :



మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పెద్దపులి కిష్టయ్య (80) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కిష్టయ్య తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకున్న నాయకులు, అభిమానులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అందరికి ఆదర్శప్రాయంగా, అందరిలో కలుపుగోలుగా ఉండే కిష్టయ్య మృతితో పిల్లుట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవరెడ్డి, హంసాన్ పల్లి రాంరెడ్డి, బెస్త కిష్టయ్య పిల్లి వెంకటయ్య, ఏసాములు, మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, గణేష్, గంగుల రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్, చింత స్వామి, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్,విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, పెద్దపులి సతీష్, గుల్లయ్యగారి శ్రీనివాస్,బుర్ర మురళి గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్దపులి యాదగిరి, పెద్దపులి ఆంజనేయులు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ వీరప్పగారి శంకర్, గునంగారి రాజు, స్వర్గీయ కిష్టయ్య మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు

- ఎస్ఐ మధుకర్ రెడ్డి..

నవతెలంగాణ-శివ్వంపేట



భూముల విషయంలో దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గోమారం గ్రామానికి చెందిన పోతగల్ల బాల్ నర్సయ్య, వెంకట నర్సిములు, లక్ష్మయ్య ముగ్గురు అన్నదమ్ములకు బిజిలీపూర్ శివారులో ఎకరం 20 గుంటల భూమి ఉండగా, అందులో బాల్ నర్సయ్య అతనికి తమ్ముళ్లిద్దరికీ ఖరీదుకు అమ్మడం జరిగిందన్నారు. గోమారంలో ఉన్న ఇంటి స్థలం వద్ద ఇంటి నిర్మాణానికి ముగ్గు పోస్తుండగా లక్ష్మయ్య భార్య శాంతమ్మను బాలనర్సయ్య కుటుంబసభ్యులు తలపై కొట్టగా గాయాలయ్యాయని, వెంకటనర్సిములు, నాకుటుంబాన్ని చంపుతామని బాల్ నర్సయ్య కుటుంబసభ్యులు బెదిరిస్తున్నారని పోతగల్ల లక్ష్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పిల్లలా (విద్యార్థుల) కోడి పిల్లలా..

నవతెలంగాణ-టేక్మాల్



విద్యార్థులను కోడి పిల్లల్లా ఒక్కటే బస్సులో 150 మందిని పాఠశాలకు తరలిస్తున్నారు. విద్యార్థులను కోడి పిల్లల మాదిరిగా కుక్కి ఒకరిపై ఒకరిని కూర్చుండబెట్టి విద్యార్థుల ఇళ్లలోకి చేరుస్తున్న హెలిస్పిరిట్ ప్రైవేట్ పాఠశాలపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సుకు డోరు కూడా లేకపోవడంతో డ్రైవర్ బేకులు వేస్తే విద్యార్థులు కింద జారిపడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో, మూత్రశాలలు లేకుండా ఆరు బయటనే విద్యార్థులు మూత్రవిసర్జన చేస్తున్నారు. చుట్టూ పొదలు ముళ్లకంచెల మధ్యలో పాఠశాల గేటు ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాల ముందరనే నీటి గుంతలు ఉన్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులు ప్రమాదాలకు గురైనా పాఠశాల యాజమాన్యం పట్టించుకోదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతంలో తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని రెక్కలు ముక్కలు చేసుకొని, కాయకష్టం చేసి ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నామన్నారు. టేక్మాల్‌లోని హెలిస్పిరిట్ పాఠశాల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడపడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలు కూడా లేవని, వారితోనే పాఠాలు బోధిస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నప్పటికిని తమ పిల్లలకు అక్షరాలు రాకపోవడం తల్లిదండ్రులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాను విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు తనిఖీలు నిర్వహించకపోవడం గమనార్హం. హెూలీ స్పిరిట్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తనిఖీ చేయాల్సిందిగా తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారిని వివరణ కోరగా, హెూలీ స్పిరిట్ పాఠశాలను సందర్శించలేదు సందర్శించిన తర్వాత సమస్యలు ఉంటే పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీఆర్టీయూ మద్దతు

- మెదక్ అధ్యక్షులు సుంకర కృష్ణ



నవతెలంగాణ-మెదక్

సమగ్ర శిక్ష ఉద్యోగులకు టిఆర్టియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని అధ్యక్షులు సుంకర కృష్ణ సామ్య నాయక్‌లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు..మెదక్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ధర్నా శిబిరాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడుతూ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయించే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్సీ పిఆర్టియు అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవని, సమాన పనికి సమాన వేతనం ఉండాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్సీలలో డీఈఓ కార్యాలయాలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సిఆర్పిలుగా ఎంఐఎస్ కోఆర్డినేటర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ఇంకా చాలా విభాగాలలో విద్యావ్యవస్థ సమాచారాన్ని సేకరించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ధర్నా శిబిరాన్ని. గౌరవ అధ్యక్షులు దుర్గయ్య, సబ్బని శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి .ఎల్ మల్లారెడ్డి , శిరిగే చంద్రశేఖర్. ఆశయ్య , సుభాష్ రెడ్డి, లింగం, నరేందర్ రెడ్డి, కేజీబీవీ మహిళా నాయకురాలు స్వరూప రాణి మండల బాధ్యులు సందర్శించి మద్దతు ప్రకటించారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణతనే లక్ష్యం

- రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



10/10 సాధించేందుకు విద్యార్థులు కష్ట పడాలి చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించి, జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చిందన్నారు. గత విద్య సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బేరీజు వేసుకొని, ఈ సంవత్సర ఫలితాల్లో వ్యత్యాసం కనపడాలని ఇందుకుగాను ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారుచేసి అమలు పరచాలని, విద్యార్థుల వారిగా వివరాలు తీసుకుని తయారు చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉత్తమ ఉద్యోగులుగా స్థిరపడిన వారి పేర్లను ఫోటోలతోపాటు పాఠశాలల్లో ఉంచినట్లయితే వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే జిజ్ఞాస పెరుగుతుందన్నారు. విద్యార్థి ఇంగ్లీష్ మాట్లాడడంపై మక్కువ చూపించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. డ్రాప్ అవుట్ తగ్గించాలని, చైల్డ్ మ్యారేజెస్ అరికట్టాలని బాల్య వివాహాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించటానికి.. ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళారో ఎంఈఓలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి మంచి పౌష్టికహారం అందేలా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధా కృష్ణ, ఎంఈఓ నీలకంఠం, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సంబంధిత ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో కొత్తపల్లి విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

నవతెలంగాణ-పాపన్నపేట



జిల్లాస్థాయి "చెస్ టోర్నమెంట్లో" కొత్తపల్లి విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచాడు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వెంకటేష్ మెదక్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలోమొదటి స్థానంలో నిలిచినట్లు పి డి నరేష్ తెలిపారు. ఈ నెల 31న హైదరాబాద్‌లోని ఎల్ బి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో వెంకటేష్ పాల్గొననున్నాడు.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిపాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు రెడ్డి ఉపాధ్యాయులు శివకుమార్, నాగభూషణం, వేణుగోపాల్, ప్రసాద్ రెడ్డి, తులసి రామ్ తదితరులు అభినందించారు

తోటి విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లను అందజేసిన విద్యార్థి

నవతెలంగాణ-మనోహరాబాద్



పాఠశాలలో నిర్వహించిన మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాఠశాల ప్రదాన మంత్రిగా ఎన్నికైన విద్యార్థి తోటి విద్యార్థులకు ఇచ్చిన హమీ ప్రకారం జామెట్రీ బాక్స్‌లను అందజేసి ఎన్నికల్లో ఇచ్చిన హమీని నెరవేర్చింది. మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈ నెలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులకు మాక్‌పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా పదవ తరగతి విద్యార్థిని పి అక్షర పాఠశాల ప్రదాన మంత్రిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థులకు ఎన్నికల సందర్భంగా జామెట్రీ బాక్స్‌లను ఇవ్వనున్నట్లు హమీ ఇచ్చారు. దాంతో గెలుపొం దిన అక్షర తోటి విద్యార్థులకు వాగ్దానం ప్రకారం జామెట్రీకల్ బాక్స్‌లను అందజేసి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. ఇప్పటి కాలంలో రాజకీయ నాయకులు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోవడం పరిపాటిగా మారిందని కానీ ప్రదాన మంత్రిగా గెలిచిన అక్షర తోటి విద్యార్థులకు ఇచ్చి వాగ్దానం ప్రకారం జామెట్రీ బాక్స్‌లను అందజేయడం ఇలాగే రాజకీయ నాయకులు ఇచ్చిన హమీలను నిలబెట్టుకోవాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రదానోపాధ్యాయులు కృపాకర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కేజీబీవి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

నవతెలంగాణ-మనోహరాబాద్



పాఠశాల నిర్వహణ చాలా బాగుంది ఇలాగే కొనసాగించి విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, పరిసరాలను పరిశీలించారు. పాఠశాల భౌతిక సౌకర్యాలు, విద్యార్థుల హజరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు తరగతి తదిలో విద్యార్థులను పాఠ్యాంశాలపై సమాదాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పాఠశాల నిర్వాహణ విదానంతో పాటు తరగతి గదుల పరిస్థితి, విద్యా భోదనపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి నాణ్యమై భోజనాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని ఆయన వీరితో కలిసి భోజనం చేసి పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకోవాలని విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల నిర్వహణ చాలా బాగుందని ఇలాగే కొనసాగించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా అంబేడ్కర్‌కు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-మెదక్ డెస్క్



తూప్రాన్ పట్టణంలో మండల దళిత నాయకులు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు.ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, అంబేద్కర్ పార్లమెంట్ సాక్షిగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. దేశంలో బిజెపి నిజస్వరూపం బయటపడిందన్నారు. అంబేద్కర్ లేకుంటే రాజ్యాంగమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి గజ్జెల కృష్ణ,కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, సత్యలింగం సామల అశోక్ కుమార్, ఏర్పుల లక్ష్మణ్, సర్గల రాములు, కొరబోయిన ప్రవీణ్ కుమార్, సర్గల నర్సింగరావు, దొంతి రాజు, దాసరి ఆంజనేయులు, పర్స నర్సింగరావు,ఏర్పుల బాలరాజు,ఏర్పుల రామ్ ప్రసాద్, సాయి ప్రసాద్, నాగేంద్ర ప్రసాద్, మామిడి శ్రవణ్,సముద్రాల బాబు,అనిల్ కుమార్, గణేష్, సత్యనారాయణ,మన్నే రవీందర్, యాదగిరి,ప్రవీణ్, పర్స ప్రభాకర్, దుర్గయ్య,నాయకులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై శిక్షకులకు (టిఓటి) శిక్షణ

నవతెలంగాణ -మెదక్



ప్లాన్ ఇండియా - సార్థక్ ప్రాజెక్ట్ వారు జిల్లా విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో, జీవన నైపుణ్యాల మీద సుధీర్ కుమార్ శిక్షకుల శిక్షణ (టిఓటి) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా మండలాలను ఉపాధ్యాయులకు ఈ శిక్షణ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డిసిపియు), చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (సిసిఐ), సఖి వన్ స్టాప్ సెంటర్, నుండి సిబ్బంది, ఐదు మండలాల (మెదక్, హవేలీ గణ్పూర్, శంకరంపేట్-ఆర్, రామాయంపేట, కౌడి పల్లి) పాఠశాలల నుండి ఉపాధ్యాయులతో కలిపి మొత్తం 36 మంది పాల్గొన్నారు. జీవన నైపుణ్యాల విద్యను సమర్థ వంతంగా అమలు చేయడానికి అవసరమైన నైపుణాలు సుధీర్ కుమార్ రాయ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పచ్చిమట్లా రాహుల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి సుజాత రాజ్, సోషల్ వర్కర్స్ జె. వెంకటేశ్వర్లు, కే. భార్గవి, బి.మంజులలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీమతి నళిని గోటెటి (సైకాల జిస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్,సేఫ్టీ స్కిల్స్ ట్రైనర్) ఈ శిక్షణను అందించారు.

వజ్రోత్సవ వేడుకలకు తరలి వెళ్ళిన రైతులు

నవతెలంగాణ-నార్సింగి



రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి చేసుకున్న తరుణంలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు మండల రైతులు శుక్రవారం ఉదయం తరలి వెళ్లారు.. రెండు రోజుల పాటు నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకలకు మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి ఆధ్వర్యంలో రైతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతు వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలు, పంటల ప్రదర్శన కార్యక్రమాలలో వారు పాల్గొంటారని తెలిపారు. విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో అత్యాధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు రైతులకు ఎంతో దోహద పడతాయన్నారు.

సమాజంలో వెనకబడిన వారికోసం ఆలోచించాలి

- ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ

నవతెలంగాణ-శివ్వంపేట



ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణను అడ్డుకుంటామని కొంత మంది స్వార్థ బుద్ధితో ఆలోచి స్తున్నారని, 59 ఉప కులాలకు సమన్యాయం జరగాలంటే ఏబీ సీడీ వర్గీకరణ జరిగితీరాల్సిందేనని, సమాజంలో వెనకబడిన వారికోసం ప్రతి ఒక్కరూ కూడ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ అన్నారు. దండోరా మండల, గ్రామ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని కొంతాన్ పల్లి గ్రామ ఎంఆర్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మరో వారం రోజులలో మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కార్యవర్గాన్ని కూడ నూతనంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతాన్ పల్లి దండోరా కార్యవర్గసభ్యులు, పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-పాపన్నపేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 25వ తేదీన ఏడుపాయల పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యటనలు మెదక్ ప్రాఖ్యత చర్చి సందర్శన, పాపన్నపేట మండలం లోని ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతోకలిసిక్షేత్రస్థాయిలోపర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు,హెలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వెంట సంబంధిత అధికారులు ఆలయ అధికారులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-శివ్వంపేట

సమస్యల పరిష్కారానికి ఆటో డ్రైవర్లు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడిని కట్టడి చేయడానికి శుక్రవారం శివ్వంపేటలో ఆటో డ్రైవర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. శాసనసభ సమావేశాలకు విఘాతం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పీ సూచనలతో శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన ఆటో డ్రైవర్లలో ఎండీ చాంద్, మహేష్, లింగరాజు, ఇబ్రహీం, ప్రశాంత్, మల్లేష్, నిఖిల్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, సిబ్బంది హరిబాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి శుక్రవారం తరలి వెళ్తున్న ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల ఆటో డ్రైవర్లను వెల్దుర్తి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచి రెండు గంటల సమయంలో వదిలిపెట్టినట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

ఆటో డ్రైవర్లను తూప్రాన్ పోలీస్‌లు శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టులు చేయడం సరైంది కాదని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల బాలరాజు అన్నారు. ఛలో అసెంబ్లీకి తరలివెళ్తున్న ఆటో డ్రైడ్రైవర్లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఆటో డ్రైవర్లను, వారి కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. .ఆటోడ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు అశోక్,బాబు, ప్రభాకర్, సత్యనారాయణ, సుధాకర్, యూసుఫ్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నిజాంపేట

చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆటో డ్రైవర్లను పోలీసులు అక్రమంగా శుక్రవారం ఉదయం అరెస్టు చేశారని డ్రైవర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము మహాలక్ష్మి పథకము ప్రారంభించి ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టిందన్నారు. కుటుంబాలను పోషించుకోవాలంటే ఎంతో ఇబ్బందిగా ఉన్నదన్నారు. సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూర్ భాషా అధ్యక్షులు అబ్దుల్ పాష, జాల పోచయ్య తాడెం మల్లేశం, బాజే నాగరాజు, సురేందర్ ఉదయ్, అప్పర్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.











నవతెలంగాణ-మనోహరాబాద్

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హమీలను నెరవేర్చాలనే డిమాండ్‌తో చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెలుతున్న ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టి ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆటో నడుపుకుంటూ రోజుకు సుమారు రూ.200లను సంపాదించి కుటుంబాలను పోషించుకునే వాళ్లమన్నారు. దానిని ప్రభుత్వం ఉచిత బస్సు పథకంతో పొట్టకొట్టిందన్నారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్ల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవేర్చి ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
శనివారం | 21 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హామీలను నిలబెట్టుకోవాలి

-హనుమాన్ ఆటో యూనియన్

నవతెలంగాణ-తొగుట



ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కన్నా ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షులు బొడ్డు భూమయ్య అన్నారు. శుక్రవారం ఆటో డ్రైవర్ యూనియన్ సమక్షంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నేల రూ. 12 వేల ప్రతి ఆటో డ్రైవర్ ఖాతాలోకి జమ చేస్తామని మాయమాటలు చెప్పారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్లను ఆదుకొని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు నరసింహులు, హనుమాన్ యూనియన్ సభ్యులు పడాల నారాయణ, పడాల మల్లేశం, పడాల నర్సింలు, పడాల బాలింద్ర స్వామి, బొడ్డు అనిల్, తదితరులున్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

-సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మ్యాథమెటిక్స్ క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలో వివిధ అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకురావాల్సిందిగా తగు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి 10 జీపీఏ లక్ష్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్రాంతి తర్వాత పదో తరగతి విద్యార్థులకు ప్రిపరేషన్ కొరకు ఉదయం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి వరదరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

నవతెలంగాణ-నంగునూరు



రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని, పొలంలో కలియదున్నుతే భూసారం పెంపొందుతుందని మండల వ్యవసాయ అధికారి గీతా సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ పొలాలను క్షేత్రసాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యకాలను కాల్చడం వల్ల పొలంలో నత్రజని, ఫాస్ఫరస్ పోషకాలు తగ్గుతాయిని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని వివరించారు. వరి కొయ్యలు నేలలో కలియదున్నుతే కార్బన్ శాతం పెరుగుతుందని, దుక్కి దున్నే సమయంలో ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్ చల్లితే రెండు వారాల్లో అవశేషాలు మురిగిపోయి పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్‌కు కుకునూరుపల్లి విద్యార్థుల

నవతెలంగాణ-కొండపాక



రాష్ట్రస్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ తెలిపారు. కొండపాకలో జరిగిన సీఎం కప్ ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ క్రీడా పోటీల్లో జెడ్పిహెచ్ఎస్ కుకునూరుపల్లి నుంచి సబ్ జూనియర్ బాలికల విభాగంలో కొంతం సాహితీ, హారిక, బాలుర విభాగంలో మొహమ్మద్‌లు బంగారు పతకం, అదేవిధంగా మల్లం నితీష్ వెండి పతకం సాధించారన్నారు. బంగారు పతకం సాధించిన ముగ్గురు విద్యార్థులు ఈనెల 27 నుంచి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం




నవతెలంగాణ-మద్దూరు

ఆటో డ్రైవర్లను ప్రభు త్వం అక్రమ అరెస్టులు చే యించడం అప్రజాస్వామికమని ఆటో డ్రైవర్ యూని యన్ సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న తమను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

-మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన రాజంగారి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్ సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కర్రోల నర్సింలు, శ్రీగిరిపల్లి కృష్ణ, కొండనోల్ల నర్సయ్య, కర్రోల బాలకృష్ణ, శర్దని పోచయ్య కర్రోల నర్సిములు, కృష్ణ,యాదగిరి, శేఖర్, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దుద్దెడ 132 సబ్ స్టేషన్ పరిధిలో గల కొండపాక, మేదినిపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ సత్యం తెలిపారు. మేదినీపూర్ ఫీడర్ పరిధిలోగల గ్రామాల్లో ఉదయం 10 నుంచి 11:30 వరకు, కొండపాక ఫీడర్ పరిధిలో 11:30 నుంచి 12:30 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారుల సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని వరద రాజుపూర్ గ్రామానికి చెందిన కాశమైన రాముల మ్మకు రూ. 49.500 , కొడారి నగేష్‌కు రూ. 11.500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి , మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్‌లు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము, చంద్రం, నగేష్, తదితరులున్నారు.

ఉద్యోగం పొందిన సురేష్‌కు సత్కారం

నవతెలంగాణ-కొండపాక



మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాశుల సురేష్ అనే యువకునికి గ్రూప్-4 పరీక్షలో ఎంపికై కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం పొందాడు. ఆయనను శుక్రవారం కాంగ్రెస్ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు శాలువతో సన్మానించాడు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని యువకులు చక్కగా చదువుకొని ఉద్యోగాలు పొందాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ , సిద్ధులు, కనకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంజీవ్, ప్రవీణ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

29న ఎమ్మెల్యే క్రికేట్ టోర్నీ ప్రారంభం


-28 వరకు జట్ల వివరాల నమోదు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని నూతన క్రికెట్ మైదానంలో ఈ నెల 29న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్నట్లు బెజ్జంకి క్రికెట్ అసోషియేషన్ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయా గ్రామాల క్రికెట్ క్రీడాకారులు తమ జట్ల వివరాలను 28 వరకు నమోదు చేసుకోవాలని అసోషియేషన్ సభ్యులు పేర్కొన్నారు. వివరాలకు 9959313535, 901005167 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



ఫైల్

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అక్కన్న పేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన జక్కుల ఏల్లేష్ (29) మృతి చెందాడు. హుస్నాబాద్ నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో తోటపల్లి సబ్ స్టేషన్ సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన ఏల్లేష్‌ను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎస్సై మహేష్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మల్లన్న కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-కొమురవెల్లి



ఈనెల 29న మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ , జిల్లా అధికారులతో కలిసి కళ్యాణం జరిగే తోట బావి, వీఐపీ దర్శనము, శీఘ్రదర్శనము, సాధారణ దర్శనము వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్,బస్టాండ్, ఎల్లమ్మ టెంపుల్, నూతనంగా నిర్మిస్తున్న 50 గదుల సత్రాన్ని నూతనంగా నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్స్ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామివారి కళ్యాణం జరిగే తోటబావి వద్ద వీఐపీ, సాధారణ దర్శనాల గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, కళ్యాణం జరిగే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైటింగ్ ఏర్పాట్లు చూసుకోవాలని, అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ గురించి దుకాణ సముదాయాల యజమానులకు అవగాహన కల్పించాలని, మూడు నెలలు జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతాయి కాబట్టి అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దుకాణదారులు ముందరకు పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా పెయింటింగ్ వేయించాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఆలయానికి ఇరువైపులా స్టాప్ గేట్స్ ఏర్పాటు చేయాలని టెంపుల్ ఈఓకు సూచించారు. మెడికల్ ఎమర్జెన్సీ కొరకు తాత్కాలికంగా స్టాల్స్ ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ఓకు, సౌండ్ సిస్టం ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఐఅండ్‌పీ డిపార్ట్మెంట్‌కు, వచ్చే ఆర్టీసీ బస్సులను బస్టాండ్‌లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు 25 తేదీ లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర పూర్తయ్యే వరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 29 కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జనవరి 19 నుంచి జరిగే జాతర బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జాతరకు వచ్చే భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

-కళ్యాణానికి జాతరకు ప్రతిష్ట బందోబస్తు

పోలీస్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ ఈనెల 29న కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి, జనవరి 19 నుంచి జరిగే జాతర బ్రహ్మోత్సవాలకు ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆలయ ఇఓ బాలాజీ, ఆలయ ప్రధానార్చకులు మహదేవుని మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణనే ధ్యేయం

-హుస్నాబాద్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

-హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్


శాంతి భద్రతల పరిం`క్షణనే ధ్యేయంగా పోలీస్ శాఖ పని చేస్తుందని హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుస్నా బాద్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సంద`ర్భంగా మాట్లాడుతూ దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ సమస్య ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో హాకింపేట్, సికింద్రాబాద్ నందు 99 బెటాలియన్ ఉందన్నారు . రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగిందన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హుస్నాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ, మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, హుస్నాబాద్ ఎస్ మహేష్, కోహెడ ఎస్ఐ అభిలాష్, ఆర్ఎఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది 80 మంది పాల్గొన్నారు.



కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది

- రేవంత్ సర్కారు పనితీరు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు

నవతెలంగాణ-మర్కుక్



కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు రేవంత్ సర్కార్ పనితీరు ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెప్యాల రాజేశ్వర్ రావు(రాజారావు)అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా-ఈ రేసులో ఇరికించాలని ఆరు నెలలుగా విశ్వ ప్రయత్నాలు చేసి చివరికి విఫలయత్నం అయిందన్నారు. ఆఖరికి ఫిర్యాదులో పేర్కొన్న రూ.55 కోట్లలో ఒక్క పైసా కూడా కేటీఆర్ జేబుల్లోకి వెళ్లినట్లు నిరూపించలేకపోయారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా జరిపిన ప్రయత్నమని రాష్ట్ర అభివృద్ధి చేతకాక ఇలా రాష్ట్రానికి గౌరవం పెంచిన వాళ్ళని బద్నాం చేయడానికి కుట్ర అని అన్నారు. ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చాలి గాని ప్రతిపక్షాలను జైల్లో పెట్టే పనుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందన్నారు. ఈ తీరును ఎంత కాలం చెల్లదని ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారన్నారు.


రెజ్లింగ్‌లో గుడి కందుల విద్యార్థులకు గోల్డ్ మెడల్

నవతెలంగాణ-తొగుట



జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో గుడి కందుల విద్యార్థుల గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరపాటకం అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుడికందులో ఉన్నత పాఠశాలకు చెందిన బంగరు గల్ల రామ్ చరణ్, తోయేటి అజయ్ రెజ్లింగ్ పోటీల్లో 45 కిలోల, 50 కిలోల విభాగంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మెన్ హరికృష్ణ రెడ్డి అభినందించి, పాఠశాల పీడీ ఎర్రి భాస్కర్ రెడ్డి కృషిని కొనియాడారు. ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు బూ రెడ్డి గారి విభీషణ్ రెడ్డి విజేతలకు నగదు పురస్కారం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల మండల కేంద్రంలో గణిత టాలెంట్ టెస్టులో విజేతలైన ఎడ్ల పవన్, స్రవంతి లను తాజా మాజీ ఉప సర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి నగదు బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమగారి నాగి రెడ్డి, వేణుమాధవ్, కనకరాములు, హనుమారెడ్డి, బిక్షపతి, రవీందర్ రెడ్డి, శివయ్య గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే





నవతెలంగాణ-రాయపోల్


ప్రజా పాలన ఇంటింటి సమాచారంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికలో నిష్పక్షపాతంగా ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని రాయపోల్ ఎంపీడీవో బాలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన దరఖాస్తుల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి ఇంటింట సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ సర్వే ప్రకారం ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేపడుతారు. టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శుక్రవారం కొనసాగిందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో పని చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి యాదవ్, తుపాకుల శ్రీనివాస్, సాదుల పవన్ కుమార్, నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

దుప్పట్లను పంపిణీ చేసిన అందె విజయ్ దంపతులు

నవతెలంగాణ-చేర్యాల



క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని సంఘ సేవకులు అందె విజయ్ కుమార్, అమల క్రిసో లైట్ దంపతులతోపాటు సిస్టర్ జ్యోత్స్నలు చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓ హొటల్‌లో పనిచేస్తున్న 20 కార్మికులకు శుక్రవారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. యేసయ్య సువార్తను తెసుకుని ఆయన లాగా సేవ చేయాలనే ఆలోచనలో భాగంగానే ఈ దుప్పట్ల పంపిణీ చేశామన్నారు. బీదలకు, బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలని చేశామన్నారు. రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు, వారి కుటుంబాలకు క్రీస్తు ప్రేమ, కృపా, ఆశీర్వాదం యెల్లవేళలు ఉండాలని కోరారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు, సేవకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివి

నవతెలంగాణ-రాయపోల్




ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మంతురు ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సంతోష వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంతూర్ ప్రాథమిక పాఠశాల వివిధ సెట్టింగుల్లో పని చేసి, ప్రత్యేక విద్యా విద్యార్థుల అభ్యాస అవసరాలకు అనుగుణంగా బోధన ప్రణాళికలను అభివృద్ధి చేసి, ప్రభుత్వం నుంచి వచ్చే పరికారాలు, విద్యార్థులకు అందించి సేవలందించారని కొనియాడారు. నూతనంగా విచ్చేసిన శిరీషను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు రాజు, కనకయ్య, కనకరెడ్డి, కళాకారుడు గణేష్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతో జాతీయ స్థాయికి ఎదగాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ జాతీయ స్థాయికి ఎదిగి హుస్నాబాద్ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధి చేయుటలో తన వంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణ కంటి మంజుల రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పీడీ శ్రీనివాస్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, క్రీడల హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వెన్న రాజు, మార్కెట్ డైరెక్టర్ పోతుగంటి బాలయ్య, వార్డ్ కౌన్సిలర్ సితారి పద్మ , కబడ్డీ కోచ్ ఎం కృష్ణ, కెప్టెన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధన పరికరాలు అందజేత

నవతెలంగాణ-గజ్వేల్




గజ్వేల్ మండల పరిధిలోని కొడక ండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో హైదరాబాద్‌కు సంబంధించిన కాగ్నిజెం ట్ టెక్నాలజీ సొల్యూషన్స్‌లో అవుట్ రీచ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగమైనటువంటి తెలుగు, ఇంగ్లీష్ ,గణితముకు సంబంధించిన బోధన పరికరాలను, ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్‌కి అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంతో జిజ్ఞాసను, ఆసక్తిని పెంపొందించే విధంగా ఈ బోధనోపకరణాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎంతో శ్రమ వెచ్చించి కొడకండ్ల పాఠశాలకు వచ్చి బోధనోపకరణాల ఇచ్చినందుకు సంతోష మన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో450 పైగా ఉద్యోగస్తులు పాల్గొని 300 పైగా చార్ట్స్‌ని ప్రిపేర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహల, కాగ్నిజెంట్ నుంచి రేవంత్ రెడ్డి, నికిత, విక్రమ్ పాల్గొన్నారు.


ఐమాక్స్ లైట్స్ కోసం నిధులు కేటాయించిన ఎంపీ

నవతెలంగాణ-మద్దూరు

ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో, ప్రజలె కేంద్రంగా అభివృద్ధి జరగాలనే సంకల్పంతో, ముందుకు సాగేందుకు, భువనగిరి పార్లమెంటు సభ్యులు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, తన నిధుల నుంచి, సిద్దిపేట జిల్లాలోని 4 మండలాలకు రూ.23 లక్షల నిధులు కేటాయించినట్లు చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, విన్నపంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన ఎంపీకి, సహకరించిన కొమ్మూరి ప్రతాపరెడ్డిలకు సిద్దిపేట జిల్లా నాయకులు జెక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్ష కార్యదర్శులు మేక మల్లేశం, వూట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు కోల సాయిలు, గద్దల మహేందర్, మద్దూరు, దూల్మిట్ట మండల మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలితా మల్లేశం గౌడ్, చల్లలతలు కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌పై కేసు కక్ష సాధింపు చర్యనే






నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు కక్ష సాధింపు చర్యనే అని బీఆర్ఎస్ చేర్యాల మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్మూల ఈ స్పోర్ట్స్ ప్రాముఖ్యత తెలియక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కావాలని కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ ఫార్ములా వల్ల హైద్రాబాద్ ఈమేజ్ ప్రపంచ స్థాయిలో నిలుస్తుందని, 4ఏండ్లు నిర్వహించేలా ఒప్పందం కుదుర్చుకుందని, ప్రపంచ నగరాల్లో హైద్రాబాద్‌ను ప్రథమ స్థానంలో నిలబెట్టడం కోసం కేటీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించి రాక్షస ఆనందం పొందాలని చూస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, యూత్ మండల అధ్యక్షులు ఆకుల రాజేష్ గౌడ్, నాయకులు అరిగె కనకయ్య, లక్ష్మణ్, ఏరోళ్ళ యాదగిరి, జంగిని భిక్షపతి, సోషల్ మీడియా అధ్యక్షులు బంగారిగళ్ల కిరణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్దిపేట : వ్యక్తిగత కక్షతో కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ ఏఎంసీ చైర్మెన్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ నాయకులు గుండు భూపేష్, సారయ్యతో కలసి విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ అవినీతి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తుందని, ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతీకార పాలనకు, పాపిష్టి పాలనకు ఇది ఉదాహరణ అని అన్నారు. ఈ రేస్ కు సంబంధించి అన్ని నిజాలను రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతుందన్నారు. ఫార్ములా ఈ రేస్ వల్ల తెలంగాణ ప్రభుత్వానికి రూ.700 కోట్ల లాభం జరిగిందని నెల్సన్ అనే సర్వే ఇప్పటికే చెప్పిందని గుర్తు చేశారు. ప్రత్యర్థులను ప్రజా క్షేత్రంలో ఎదుర్కోవాలి తప్ప ప్రతీకార దాడులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమం లో నాగుల ప్రశాంత్ గౌడ్, గుజ్జు రాజు, శ్రీకాంత్, రాజశేఖర్, నాగరాజు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక : రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని మాజీ ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్ పై అక్రమ కేసును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయంగా బీఆర్ఎస్‌ని ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబమే లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు బలాయిస్తుందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం పై చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక, జవాబు చెప్పే దమ్ము లేకా అక్రమ కేసు పెట్టి ప్రశ్నించే గొంతును నిక్కోలాని చూస్తున్నారన్నారు. కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చలి మైపాల్ పోల రమేష్ గౌడ్ మామిడి కృష్ణ దినేష్, తదితరులు పాల్గొన్నారు



మద్దూరు: రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు పెడుతుందని బీఆర్ఎస్ మద్దూరు, దూల్మిట్ట, మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిలు మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ కార్ రేస్‌తో తెలంగాణకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే రేవంత్ రెడ్డి కేటీఆర్ పై కేసులు వేసే డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మాజీ సర్పంచులు సుదర్శన్, రవీందర్ రెడ్డి, ప్రవంతి పరశు రాములు గౌడ్, కృష్ణవేణి చంద్రమౌళి, పాల్గొన్నారు.

మల్లన్న కళ్యాణానికి రండి..

-సీపీకి కళ్యాణ పత్రిక అందజేసిన ఆలయ అధికారులు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ఈనెల 29 న జరిగే కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి రావాలని కోరుతూ శుక్రవారం సీపీ. డాక్టర్ బి అనురాధకు ఆలయ అధికారులు కళ్యాణ పత్రికను అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి బాలాజీ శర్మ, ఏఈఓ బుద్ది శ్రీనివాస్, సూపరింటెంట్ సురేందర్ రెడ్డి, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తల మండల సభ్యులు మామిడాల లక్ష్మి అల్లం, శ్రీనివాస్, చిగిరి కొమురయ్య, అర్చకులు చిన్న మల్లికార్జున్, భాస్కర్, బసవేశ్వర్ లు సీపీ కి దేవుని కళ్యాణ పత్రికతో పాటు, మహా ప్రసాదంను అందజేసారు.

రాంగ్ డ్రైవింగ్‌కు ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు

-సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాంగ్ సైడ్ డ్రైవింగ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు ప్రమాదాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీతో పాటు, మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన 25 వాహన యజమానులకు పాత పెండింగ్ చాలాన్స్ ఉన్న వాహనదారుల ద్వారా రూ.14,300 కట్టించడం జరిగిందన్నారు. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

సీఎం కప్‌లో మహిళా కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు సీఎం కప్‌లో పాల్గొని పలు విభాగాలలో మెడల్స్ సాధించి, కళాశాల ప్రతిష్టను పెంపొందిం చారనీ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అండర్ 20 మహిళా విభాగంలో 200 మీ॥ పరుగు పందెంలో మహాలక్ష్మి ప్రథమ స్థానం, శ్రీలత ద్వితీయ స్థానం, 400 మీ॥ విభాగంలో మమత ద్వితీయ స్థానం, మహాలక్ష్మి తృతీయ స్థానం స్థానం, 800 మీ॥ పరుగు పందెంలో మమత తృతీయ స్థానం, లాంగ్ జంప్‌లో రేవన్య ప్రథమ స్థానం, వైష్ణవి ద్వితీయ స్థానం సాధించారనీ తెలిపారు. డాక్టర్ సువర్ణ దేవి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పతకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్, డాక్టర్ స్రవంతి, కిషోర్, హరి ప్రసాద్, తదితరులు మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

కేజీబీవీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్ధిపేట

సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తరగతులు జరగడంలేదని, హాస్టల్లో సౌకర్యాలు కల్పించడం లేదని, వారి సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బత్తుల అభిషేక్ భాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నర్మెటా, మిట్టపల్లి కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించినట్లు తెలి పారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యా బోధన జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

పశువుల పాకను దగ్ధం చేసిన దుండగులు

-సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గుర్తు తెలియని దుండగులు రైతు పశువుల పాకను దగ్ధం చేశారు. ఈ సంఘటన గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రాజా గౌడ్ అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకను అప్పు చేసి నిర్మించుకున్నారు. పాక దగ్ధంతో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందన్నారు. రోజు మాదిరిగానే పశువులను మేతకు తీసుకువెళ్లి పాక వద్ద కట్టివేసి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లేసరికి గుర్తు తెలియని దుండగులు పాకను కూల్చివేసి ఉండడం గమనించారు. పాకను కూల్చివేసి రెండు లక్షల ఆస్తి నష్టం చేసిన గుర్తుతెలియని దుండగుల పై కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పాకను దగ్ధం చేసిన వారిని పట్టుకుని శిక్షించాలని, వారికి న్యాయం చేయాలని కోరారు.

శుభకార్యానికి హాజరైన మాజీ ఎఫ్డీసీ



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

బీఆర్ఎస్ ప్రతీ కార్యకర్తకి కష్టసుఖాల్లో తోడుంటానని మాజీ ఎఫ్డీసీ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ మూడో వార్డులో కార్యకర్త కాటు కళ్యాణ్ ఇంటికి శుభకార్యానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత బీఆర్ఎస్ నాయకులకు ఉందన్నారు. కార్యకర్త కష్టసుఖాల్లో తమ వంతు బాధ్యతను ఎల్లవేళల నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్,వార్డు అధ్యక్షులు శ్రీరాం మల్లేష్,శ్రీరాం కృష్ణ,ఎం.ఎస్ వెంకట్,సాయిబాబా,కాటు కుమార్, కాటు కళ్యాణ్, మహేష్, పాల్గొన్నారు.

బీసీల సంక్షేమంను మరచిన ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్

బీసీల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందని బీఆర్ఎస్ గజ్వేల్ మండల నాయకులు మద్ది నరేందర్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ కోసం ఎంతో కృషి చేసినట్లు అన్నారు. ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ కాలం గడిపేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గుడిపెల్లి యాదయ్య శుక్రవారం మృతి చెందాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగంగౌడ్ ఫోన్‌లో మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు దహన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం కింద రూ. 5వేలను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఖాతా లింగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆనగోని పర్శరాములు గౌడ్, బొల్లు తిరుపతి, దేవర ఎల్లం, ఖాత ప్రతాప్ రెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, ఎండి గఫూర్, నాంపల్లి వెంకటేష్, ఆరుట్ల సూర్యకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అష్టావధానం



నవతెలంగాణ-సిద్దిపేట

అవధాన సాహిత్యం ద్వారా తెలుగు సాహిత్యం ఎనలేని కీర్తి గడిస్తుందని తెలుగు, సంస్కృత పండి తులు దోర్బల ప్రభాకరశర్మ అన్నారు. సిద్దిపేటలోని హరిహర రెసిడెన్సి సమీపంలో గల లలిత చంద్రమౌళీశ్వర క్షేత్రం మాస ఉత్సవాలను పురస్కరించుకొని పూజలు, హెూమాలు, వైదికలతో పాటు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల్లో అవధాని మలుగ అంజయ్య అష్టావధానం నిర్వహించారు. అష్టావధానంలో పృచ్ఛకులుగా సమస్యను బండకాడి అంజయ్య, నిషిద్ధక్షరిని వర్కోలు లక్ష్మయ్య, దత్తపదిని నల్ల అశోక్ , న్యస్తాక్షరిని ఉంద్రాళ్ళ రాజేశం, వర్ణనను సింగీతం సంధ్యారాణి, అషువును రాఘవాచార్యులు, అప్రస్తుతంను రాపోలు వెంకటేశం, దృశ్యంను గైని శ్రీనివాస్ నిర్వహించగా, అవధాని అవధాన ధారణతో అలరించారు. ఆలయ నిర్వాహ కులు పండరి రాధాకృష్ణ, సింగీతం నరసింహారావు, అష్టకాల విద్యాచరణ్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ మృతి



నవతెలంగాణ-రాయపోల్

అప్పుజేసి ఆటో కొనుగోలు చేసి ఆటో నడిపిస్తు జీవనం సాగిస్తూ, అప్పు తీర్చలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు గ్రామానికి చెందిన పంగ యాదగిరి (48) హైదరాబాద్ వలస వెళ్లి, ఖైరతాబాద్‌లో నివాసం ఉంటూ జీవనోపాధి కోసం ప్రైవేట్ ఫైనాన్స్‌లో అప్పుజేసి ఆటో కొనుగోలు చేశాడు. ఆటో ద్వారా ఉపాధి లేకపోవడంతో అప్పులు కట్టలేని పరిస్థితి తలెత్తింది. ఈనెల 14న ఉదయం సొంత గ్రామం కొత్తపల్లికి ఆటోలో వచ్చారు. అప్పులు తీర్చే మార్గం కనబడక, జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11:00 గంటలకు యాదగిరి మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య తెలిపారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

-ఎస్సై అపూర్వ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేటరూరల్ మండలం పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొమ్మ రాజుల కనకయ్య (48) వృత్తి కూలీ ఐదు ఏండ్ల క్రితం ఇల్లు కట్టి తన ఇద్దరు బిడ్డల వివాహం చేసినాడు. అట్టి సమయంలో అతనికి దాదాపు రూ.15 లక్షల అప్పు అయినది. అప్పులు తీర్చడానికి ట్రాక్టర్ ఇల్లుపై లోన్ తీసుకున్నాడు. లోను అప్పు కట్టలేక, అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై బాధతో గురువారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. అదే గ్రామానికి చెందిన లింగాల జైపాల్‌కు చెందిన మామిడి తోటలో మామిడి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుడి కొడుకు కొమరాజుల కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-కొండపాక

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 తేదీల్లో సంగారెడ్డిలో జరుగుతున్నాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ తెలిపారు. శుక్రవారం విశ్వనాథ్‌పల్లి రవీంద్ర నగర్ ప్రజా సంఘాల ఆఫీస్ వద్ద మండల కమిటీ సమావేశం మూడోజు కనకాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా అనుసరిస్తున్న నయా ఉదార వాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయకరంగాన్ని దివాలా తీస్తున్నాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందరి ద్రాక్షలా మారిందని, ఆర్థిక సమానతలు పెద్ద ఎత్తున పెరుగుతుందని ప్రజలు చెమటోడ్చిన ఈ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా కట్టబెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజెంట్ కార్మికులు రైతులు విద్యార్థులు ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. హామీల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. వాళ్ళు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసింగ పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభకు కార్మికులు, పరిషత్ మహిళలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి బర్మ కొమురయ్య, జాలిగామ ప్రభాకర్, నాయకులు కొమురవెల్లి కనకయ్య, రొడ్డ బెల్లమయ్య, కొమ్ము ఆంజనేయులు, నారాయణ, శ్రీనివాస్, అచ్చవ్వ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వం పేద ప్రజలకు తినడానికి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తే కొంతమంది అక్రమార్కులు వ్యాపారంగా మారుస్తూ విక్రయిస్తున్నారని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, ఆర్ఐ భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని దొడ్లపల్లి గ్రామ సమీపంలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాయపోల్ పోలీసులు కలిసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నమ్మదగిన సమాచారం మేరకు టీఎస్ 04-యుబి-8334 మహేంద్ర జీపుతో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఆటోడ్రైవరు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామం పాముకుంట తండాకు చెందిన బుక్య పంకేష్ చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బచ్చు సంతోష్ కుమార్ కు రూ .20 కిలో చొప్పున అధిక ధరలకు విక్రయించడం జరుగుతుందన్నారు. బుక్య పంకేష్ వాహనం నుంచి 7.60 క్వింటాళ్లు, సంతోష్ కుమార్ పౌల్ట్రీ ఫారంలో నిల్వ ఉంచిన 5.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోని, కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం ఉంటే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి మోహన్ రెడ్డి
- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో పాల్గొని సంఘీభావం



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరవెల్లి రఘునాథ్‌తో కలిసి సంఘీభావం తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.విద్యాశాఖలో పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమగ్ర శిక్షలో వివిధ హెూదాల్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.11 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం సిగ్గుచేటన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయ మైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చే వరకు ఉద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందని మోహన్ రెడ్డి తెలిపారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు పాల్గొన్నారు.

గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలి



నవతెలంగాణ-కొండపాక

గంజాయి, మత్తు పదార్థాల బారిన పడకుండా పిల్లలను వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా కనిపెడుతుండాలని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఉన్న పాన్ డబ్బాల్లో ,కిరాణా షాపుల్లో ఇతర అనుమానాస్పద ప్రదేశాల్లో ,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపుల్లో కానీ ఇతర షాపుల్లో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా కుకునూరుపల్లి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కుకునూరు పల్లి ఏఎస్ఐ, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కుకునూరుపల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు





నవతెలంగాణ-తొగుట

రైతులందరూ ఆయిల్ పామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని, తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని మండల వ్యవసాయ అధికారి మోహన్, ఉద్యాన అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ పంటలను, 3వ ఏడాదిలో ఉన్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాటికి సంబంధించిన ఎరువుల యాజమాన్యం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. అలాగే కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతుల కు 100శాతం సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం ఇస్తామన్నారు. ఆయిల్ పామ్ సాగు గురించి మొక్కలు నాటినప్పటి నుంచి గెలల వరకు, లాభాలు ఎంత, ఎలా వస్తాయో సవివిరంగా వివరించారు. మండలంలో 383 ఎకరాలు సాగులో ఉందన్నారు. ఆయిల్ పామ్ తోటలో 3 ఏండ్ల వరకు అంతర పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పణ్యాల నర్సింహా రెడ్డి ,నారాయణరెడ్డి, తిరుపతి గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున్ ఉన్నారు.

నవతెలంగాణ-రాయపోల్, దౌల్తాబాద్

అన్నదాతలు ప్రతిసారి ఒకే రకమైన పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయిల్ ఫామ్ పంటతో అధిక దిగుబడుల సాధించవచ్చని ఆయిల్ ఫెడ్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి అనిల్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగుపై ఉన్న సబ్సిడీలపై రైతులకు తెలపటం జరిగింది. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్, మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. ఆయిల్ పామ్ సాగు గురించి మొక్కలు నాటినప్పటి నుంచి గెలల వరకు, లాభాలు ఎంత, ఎలా వస్తాయో సవివిరంగా వివరించారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం. గేలలు ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు 11 వేలా ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉంది. ఆయిల్ పామ్ తోటలో మూడు ఏండ్ల వరకు అంతర పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ ప్రవీణ్, బాపు రాజు, రైతులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ఆనందోత్సవాల మధ్య చేసుకోవాలి

-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-దుబ్బాక

క్రిస్మస్ పండుగను ఆనందోత్సవాల మధ్య చేసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఇతర మతస్తులను గౌరవిస్తూనే వారి పండగల్లో పాలు పంచుకుంటే ఆ సంతోషం కోట్లు ఖర్చుచేసినా రాదని పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్లో అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా బక్కి వెంకటయ్య హాజరైనారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, నియోజకవర్గ పాస్టర్లతో కలిసి ఆయన క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఆర్ఐలు నరసింహారెడ్డి, నరేందర్, కౌన్సిలర్ బత్తుల స్వామి, పలువురు పాల్గొన్నారు.

అమిత్‌షాను వెంటనే క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి

















నవతెలంగాణ-బెజ్జంకి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఎంపీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని ఏఐఏవైఎస్ మండలాధ్యక్షులు దీటీ బాలనర్స్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద అంబేద్కర్, దళిత హక్కుల పోరాట పటిమ సమితి, మాలమహానాడు అధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వాఖ్యలను నిరసిస్తూ అయన దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణాధ్యక్షుడు బోనగిరి రాజ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బోనగిరి రూపేశ్, మాలమహానాడు నాయకులు సంగెం మధు, మాశం బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల బాబు, బిగుల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలనీ మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాత బస్టాండ్ వద్ద మాల మానాడు ఆధ్వర్యంలో అమిత్ షా శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌నీ పార్లమెంట్‌లో అవహేళన చేస్తూ మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొమ్మల విజయ, దేవదాస్, బాబు, ఎల్లేష్, రాకేష్, వంశీ, నరసింహులు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : అంబేద్కర్ పైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దళితులకు క్షమాపణ చె ప్పాలని, పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దళితుల మీద కక్షతోనే అమిత్ షా ఇలాంటి వ్యా ఖ్యలు చేస్తున్నారని, దళితులంటే ఆయనకు చిన్న చూపు అని మండిపడ్డారు. అమిత్ షా మాటలను చూస్తుంటే ఆయనకు దళిత కులాల మీద వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. వివక్ష పోవాలనే అంబేద్కర్ పోరాటం చేసి ఆత్మగౌరవం కల్పించారని గుర్తు చేశారు. అలాంటి అంబేద్కర్ పై అమిత్ షా ఇష్టమున్నట్లు మాట్లాడడం ఏమిటి? వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ముస్త్యాల యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివ గౌడ్, నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, బస్వరాజు రాములు, దేవులపల్లి చింటూ, ముక్కెర లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

కొండపాక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానపరచిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు, జిల్లా అధ్యక్షుడు జాలిగామ నర్సింగరావు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సానాది నర్సింగరావు, జిల్లా కోశాధికారి మునిగడప రమేష్, సనబాల బాలకృష్ణ, జిల్లా సభ్యులు రాజు, గాజుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: డాక్టర్ అంబేద్కర్ విషయంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాక్యాలు విడ్డూరమని క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ గజ్వేల్ మండల నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా మాట్లాడడం సబబు కాదన్నారు. కేంద్రమంత్రిగా ఆయనను తొలగించాలని, పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

హుస్నాబాద్‌రూరల్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో జాతీయ మాల మహానాడు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను ఎవరైనా అవమానపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అమిత్ షా దేశ పార్లమెంట్లో అంబేద్కర్ గురించి వ్యంగంగా మాట్లాడడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు,అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షా ఈ వ్యాక్యాలను ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు కైలు నాయక్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నురాజు, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్, మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్ జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్,డేగల సతీష్, పోతుగంటి బాలయ్య, తదితర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన నాయకులు పాల్గొన్నారు

చేర్యాల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందుకు నిరసనగా అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఏకవచనంతో కించపరుస్తూ అవమాన పరుస్తూ మాట్లాడిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్, యూత్ నియోజకవర్గ ఇంచార్జి పాకనాటి భాస్కర్, మండల నాయకులు, పాల్గొన్నారు.

దుబ్బాక : డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం, మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాక లోని అంబేద్కర్ విగ్రహ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హెూం మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమిత్ షా దేశ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్, తునికి సురేష్, ఆస ప్రభాకర్, మాడుగుల ఎల్లం పలువురున్నారు.

సిద్దిపేట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలనీ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రూపొందించి పేదల కోసం కృషి చేసిన అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్ల జ్యోతి, ర్యాగట్ల చందు, రాజు, అంజి, చిన్న రాకేష్, రాజ్ కుమార్, రాజు, బాబురావు, చిట్యాల నరసింగరావు, పాల్గొన్నారు.